

# మోహం

కుప్పిలి పద్మ

నవల

మహి

# మహి

నవల

కుప్పిలి పద్మ

**MAHI** novel by **KUPPILI PADMA**
(Published as serial in Navya Weekly - 2004 and Telugunaadi Monthly - 2005)
14th October 2009. Copies 1000. © Kuppili Padma. Publishers: **MUKTA PUBLICATIONS.** Cover design **LAXMAN**. Cover printed at **PRAGATHI ART PRINTERS.** Composed and designed at **AKSHARA CREATORS**. Printed at **NAVYA PRINTERS.** Copies available at **KUPPILI PADMA,** 201, Vijayalaxmi Apartments, Methodist Colony, Begumpet, Hyderabad-500 016. **VISALANDHRA BOOK HOUSE,** Bank Street, Hyderabad & branches. **NOVADAYA BOOK HOUSE,** Kachiguda, Hyderabad. **DISA PUSTAKA KENDRAM,** Chikkadpally, Hyderabad.

**Rs. 120**

kuppilipadma@yahoo.com
kuppilipadma@gmail.com
www.kuppilipadma.com

## యిప్పటి వరకూ...

**కథా సంపుటాలు**

మనసుకో దాహం - ఫిబ్రవరి 26, 1994

ముక్త - ఆగస్టు 1997

సాలభంజిక - అక్టోబర్ 14, 2001

మంచుపూల వాన - అక్టోబర్ 14, 2008

**నవలలు**

పడగనీడలో... - 1995

అహల్య - 1996

**ప్రేమలేఖలు**

అమృతవర్షిణి - 1993

**మ్యూజింగ్స్**

శీతవేళ రానీయకు - జూన్ 1999, 2009

*2004లో నవ్య వారపత్రికలోనూ, 2005లో తెలుగునాడి*
*అమెరికా పత్రికలోనూ సీరియల్‌గా ప్రచురితం*



ఆకెళ్ళ రాజ్‌కుమార్‌కి...

యీ నవలకి తన కుంచెతో రూపమిచ్చిన ఏలె లక్ష్మణ్‌కి

యీ నవలని ప్రచురించిన నవ్య వారపత్రికవారికి
సంపాదకులు శ్రీరమణగారికి
తెలుగునాడి సంపాదకులు జంపాల చౌదరిగారికి

సీతకి ... నా కృతజ్ఞతలు.



అప్పుడే వేడెక్కుతున్న ఫాల్గుణమాసపు మధ్యాహ్నపు యెండలోంచి తెరచి వున్న వాకిలి గుమ్మంలోంచి ఫ్యాన్ తిరుగుతున్న హాల్లోకి వుత్సాహపు గాలిలా వస్తూ, ''మమ్మీ... వుద్యోగం వచ్చేసిందోచ్,'' అంటూ తన మెడ చుట్టూ చేతులేసి తనని చుట్టేసిన కూతురిని విడిపించుకొంటూ, ''నా మెడ... అబ్బా... వుండవే... యేం వుద్యోగమో యేమో... నా ప్రాణం మీదకొచ్చింది. యేయ్... ఆగు,'' అంటూ నందన నుంచి తనను తాను విడిపించుకొంటూ, 'హా' అంటూ నోటితో గాలి పీల్చుకొంటూ, ''యేంటా గోల... కుదురుగా చెప్ప లేవ్,'' అంది మాధవి.

"యేంటి కుదురుగా చెప్పేది, యిమోషన్‌లెస్ గై... ఆ... మమ్మీ వుద్యోగం వచ్చింది అంటూ కాళ్ళకి దండం పెట్టాలా... వోల్డ్ పిక్చర్‌లోలా... వోల్డ్ మమ్మీ..." అని నాలుక బయటపెట్టి నవ్వుతూ వెక్కిరించి అటూ యిటూ చూసి టి.వి. చానల్ మారుస్తూ క్షణంలో సుడిగాలిలా తిరిగి తల్లిని చుట్టేసి, "యూ నో... నేనిప్పుడు వుద్యోగస్థురాల్ని," అని గట్టిగా అంటుంటే,

"నందూ... రా... రా... ముందీ హారతి తీసుకో..." అంటూ వంటింట్లోంచి హారతి పళ్ళెంతో హాల్లోకి వస్తూ ఫ్యాన్ ఆపి, "రా... రా..." అన్నారు వైదేహి.

"హాయ్ గ్రానీ," అంటూ హారతిని వొద్దికగా కళ్ళకి అద్దుకొంటూ అత్యంత భక్తిశ్రద్ధలతో కళ్ళు మూసుకొని మెల్లగా తెరిచింది నందన.

"నీకు యింటర్వ్యూ వుందని వుదయమే పూజ చేసిందా, హారతిచ్చి పంపిందా. నువ్వు వెళ్ళినప్పట్నుంచి అమ్మమ్మ దేవుడి ముందే కూర్చుని లలితా సహస్రనామాలు చదువుతూనే వుంది," అంది మాధవి.

"ప్రసాదం తీసుకో," అన్నారు వైదేహి. ప్రసాదం పళ్ళెం దేవుడి దగ్గర తిరిగి పెట్టేస్తూ, "అపాయింట్‌మెంట్ ఆర్డర్ తీసుకొచ్చి యిలా దేవుడి దగ్గర పెట్టు," అన్నారామె.

"ఆర్డర్ యేదీ," అడిగింది మాధవి.

"ఆర్డర్ యింకా యివ్వలేదు. యిస్తారు," అంది నందన.

చేతుల తడిని చీరకొంగుతో తుడుచుకొంటూ, "జీతం... నీ పెద్ద మనవరాలు యీరోజు నుంచి నీ ముద్దుల కూతుర్ని అమ్మా... సినిమాకి డబ్బులు, పార్లర్‌కి డబ్బులు, పార్టీకి డబ్బులు అని అడగక్కర్లేదు... యూ నో మామ్," అని తిరిగి తల్లి మెడ చుట్టూ చేతులు వేసి తల్లి కళ్ళల్లోకి కళ్ళు పెట్టి పై పెదవితో కింద పెదవిని నొక్కిపెట్టి, ఫ్... అంటూ, "పదివేలు," అని కనుబొమలు యెగరేస్తూ, "టెన్ థౌజెండ్... వొక్క నెలకి పదివేలు. యిలా నెలనెలా పదివేలొస్తాయి. యేడాది తిరిగేరికి లక్షా యిరవైవేలు," యెడమ చేయి బొటనవేలుని తల్లి ముఖం ముందు నుంచి పైకి ఆడిస్తూ, యెడమ కన్ను గీటుతూ, "సో... యీ నందన యేడాదిలోగా లక్షాధికారన్న మాట," అంటోన్న కూతురితో,

“అబ్బా... ఆగవే తల్లీ... చాల్లే బడాయ్... యింతకీ అపాయింట్‌మెంట్ ఆర్డర్ యేదీ,” అడిగింది మాధవి.

“చెప్పానుగా వస్తుంది. కొరియర్‌వారు తెస్తారు. నెట్‌వారు చూపిస్తారు. ఆకలి... త్వరత్వరగా తినటానికేమైనా పెట్టు,” అంది నందన.

“ముందెళ్ళి కాళ్ళు చేతులు కడుక్కొచ్చి బాబాకి దండం పెట్టు. అన్నం పెడతా,” అంది మాధవి.

నందన మారు మాట్లాడకుండా తల్లి చెప్పిన పనిని భక్తిశ్రద్ధలతో చేసింది.

డైనింగ్ టేబుల్ ముందు కూర్చుంటూ, “అబ్బా అమ్మమ్మా ఫ్యాన్ వేయి. తీసేస్తావ్ కాని వేయవు,” అరిచింది నందన.

“యింతసేపు గుర్తు రాలేదు పిల్లకి,” స్విచ్ వేస్తూ అంది మాధవి.

నందన ఆ మాటల్ని పట్టించుకోకుండా, “ముందు టూ వీలర్ కొనుక్కోవాలి. ముందు కట్టాల్సింది నువ్వు కడతావా మమ్మీ,” అని అడిగింది.

“నేనేం కట్టలేను బాబూ! నువ్వే కట్టుకో,” అంది మాధవి.

“నా దగ్గర యిప్పుడే యెక్కడుంటాయ్,” అంది నందన.

“రెండు మూడు నెలల తర్వాత కొనుక్కో.”

“రెండు మూడు నెలలా... అంతవరకు బస్సులో, ఆటోల్లో వెళ్ళాలా... ఛ పరువు పోదూ. కాలేజీకే బండి లేకుండా వెళ్ళాలంటే చిరాగ్గా వుండేది. నువ్వు ముందు కట్టాల్సింది కట్టు. నెలనెలా యిన్‌స్టాల్‌మెంట్ నే కట్టుకుంటా,” నందన బతిమాలుతోంది తల్లిని.

“డబ్బుల్లేవు. అయినా వెంటనే బండి మీద వెళ్ళాలా యేంటీ,”

“ చూద్దాంలే... వంకాయ పెరుగుపచ్చడి నీకిష్టమని చేశా. యింకాస్త వేసుకో,” అన్నారు వైదేహి.

“మమ్మీ... నీ కూతురు వుద్యోగస్థురాలైన సందర్భంగా సెల్‌ఫోన్ ప్రజెంట్ చేస్తావా,” గారంగా అడిగింది నందన.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1377**

* * *